# ఉరుములు, మెరుపులు,

"అలారం గణగణలాడి అప్పుడే అర గంటపైౖ చిల్లరాయె. అయ్యగారు యింకా లేవరు కాబోలు."........

ఇత్తడి చెంబో, ఏదో పెద్దగా అరుస్తూ దొర్లుకుంటూ పోతూందనుకుంటాను. అందులో ఆ మాటలు కలిసిపోయాయి. అంత స్పష్టంగా వినిపించటంలేదు. అలమారులోని పరివారమంతా ఒకరితో ఒకరు యుద్ధం చేస్తున్నారు! అంతా భీభత్సంగా ఉంది...అమ్మయ్యో! అప్పుడే మూడవ ప్రపంచ మహాసంగ్రామం అంకురార్పణ! చచ్చేం!!........

ముసుగు బిగించాడు, భయమేసింది కాబోలు యుద్ధమని. వంటయింట్లో ఉరుములు ఉరుముతున్నయ్ యీసారి. వర్షం దబదబా బాదుతున్నా యింత పెద్ద ఉరుములు పడటం చూ...డ...లే..దే! సందేహం వొచ్చింది అతనికి! ఇప్పటికి అమ్మగారు ఎలా ఉంటారో చూడాలనిపించింది అతనికి. ఇంకేమైనా ఉందా!! యుద్ధంలోకి ఒంటరిగా వెళ్లడమే! అవతల పార్టీ వారు ఎంతమందిలేరు? చెంబులవారూ... గిన్నెలవారూ ... గ్లాసులవారూ ... అవి చాలు బాబో చాలు...అవి దొర్లుకుంటూ ధణ ధణ లాడినవంటే కర్ణాంతరాళాలు చిల్లులు పడ్డాయన్నమాటే! ఇంకా...యిం...కా...వద్దు.. వద్దు. మొహం అంతా ముసుగెట్టాడు. వెధవది చాలదేం దుప్పటి? మరి అదొక్కటే తన గుమాస్తా గిరికి సాక్ష్యంగా ఎడబాయకుండా విశ్వాసంతో... అభిమానంతో తనవద్ద ఉంటూంది!

కొంతసేపటికి శాంతి ఏర్పడింది. ఉరుములు తగ్గాయి, తగ్గకేంజేస్తాయి. ఎంతసేపూ ఒక పక్షంవారే పోరాడుతుంటేను!


గర్భనిరోధిని:— యిటుమీదట గర్భంరాకుండా ఆపుటకు రూ. 10/-

సిద్ధమకరధ్వజం మాత్రలు: మంచి వీర్యవృద్ధి బలంకల్గించి, శీఘ్రస్ఖలనం ఆపుటకు రూ. 10/-

నపుంసక తైలం:— అంగనరములు బలహీనత పోవుటకు రూ. 10/- పోష్టు ఖర్చులు 1-4-0 అగును. అడ్వాన్సు పంపేది.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్,
మలకపేటబిల్డింగ్సు, హైదరాబాదు-(దక్కన్)


నెమ్మదిగా ముసుగుతీశాడు..ఎక్కడా అలికిడే లేదు. ఎదురుగా అలారం టైంపీస్ బెదురులేకుండా టక్‌టక్‌మని కొడుతూందేం! దానికెక్కడా ఎంత పొగరు!... అందరూ అటుపైతే చేరారన్నమాట. అయితే తాను సంధిపత్రం సమర్పణ చెయ్యాల్నా! ఎంతవరకు వచ్చింది! టేబిల్ మీద ఫ్లాస్కు నిలబడింది పొడుగ్గా... ఠీవిగా...కోటబురుజు ఎక్కిన కోతి తిను బండారాలకోసం వెదకుతున్నట్లు గండుచీమ ఒకటి అటూ ఇటూ తిరుగుతోంది ఫ్లాస్కు మూతమీద!

నిశ్శబ్దంగా మూతతిప్పి కాఫీ పోసి గొంతులో పోసుకున్నాడు... అబ్బ!... గొంతు చుఱుమంది. "దానికీ కోపమేనా నామీద"...గొంతునుంచి దగ్గొస్తున్నా ఆపుకున్నాడు మానవుడు. వళ్లంతా బద్ధకంగా ఉంది. కళ్లు రెండూ గదినంతా వెతికేస్తు

## ఏ. యస్. ఆర్. ఆంజనేయాచారి

న్నాయ్ - అమ్మగారు ఎక్కడవున్నారోనని...కనిపించందే...అన్వేషణ ప్రారంభించాడు అడుగులో అడుగు వేసుకొంటూ మెల్లగా పిల్లిలా...పరివారమంతా నిశ్శబ్దంగా ఉన్నయ్...ఊరుకున్నాయేం?... అమ్మగారి హుకుం కాబోలు!... అల్లంత దూరాన కనిపించారు శ్రీమతిగారు. వెనగ్గా వెళ్ళి చూద్దామని కాబోలు, నెమ్మదిగా రక్షణద్వారంవద్ద నిలబడి చూచాడు అతడు.

ఝాన్సీరాణీలా...చెంగు నడుముకుచుట్టి పొయ్యిలో బొగ్గుముక్క తీసి గోడమీద ఒకనిలువు గీత గీస్తోంది. వంపులు తిరిగిన నల్లటి ముంగురులు ముందుకు పడుతుంటే యుద్ధంమాట మరచిపోయి, వళ్ళంతా కళ్లెట్టుకు చూస్తున్నాడు, 'అజంతా వయ్యారి'ని ఊహించుకొంటూ.

అమ్మగారు వ్రాయటం అయిపోయిందేమో బొగ్గుముక్క అక్కడ పడేసి యిటు తిరిగేసరికి అతడు కనపడ్డాడు......

ఉభయపార్టీల నాయకులు కదలకుండా మెదలకుండా గప్‌చుప్‌గా నిలబడేసరికి, నల్లగా మసిపూసుకున్న కాఫీ గిన్నెలు వెఱ్ఱిగా అదేపనిగా చూస్తున్నయ్.

పకపకా నవ్వేశాడు ఎందుకనో...ఆమె అరుణనేత్రాలు పెద్దవయ్యాయి. పెదాలు కోపంతో అదురుతున్నయ్. పూనకం పూనినట్లు రేగిన ముంగురులు రెపరెప లాడుతున్నయ్...నవ్వాగిపోయింది అతడికి. యీసారి అతని చేతివ్రేలు కదుల్తూంది ఆమె మొఖంవంక చూపిస్తూ. ఆమెకి ఏమీ అర్థం కానట్లుంది, చేత్తో ఒక్కసారి ముఖం తడుముకొంది. మళ్ళీ నవ్వుతున్నాడు పిచ్చిగా.

"మ...సి...సి..." లేగ నవ్వుతూన్న నోటినుండి ఊడిపడ్డాయి రెండక్షరాలు. అద్దందగ్గరకు పరిగెత్తింది శ్రీమతి. అతను యీసారి ధైర్యంగా వంటింట్లో జొరబడ్డాడు. నడుంవంచి చూపుడువ్రేలు త్రిప్పుతూ లెక్కపెడుతున్నాడు గీసిన గీతల్ని.

"ఒకటీ...రెండు...నాలుగు......" గొంతాగిపోయింది అతనికి.

"ఏడు...తొమ్మిది. పందొమ్మిదీ...మీకేం కాచేయి నొప్పెడుతూంది. రోజూ ఎన్నైనా పెరుగుతుంటాయి" దూసుకుపోయాయి శ్రీమతిమాటలు అతనిహృదయంలోంచి.

గొంతు మళ్ళీ తుప్పట్టింది. మళ్లీ ఒక్కసారి సరిచేసుకుంటూ.

"భాగ్యం..." అని పలుకరించాడు.

"ఓ భాగ్యాలూ!" నెమ్మదిగా రాగంతీసి పిలిచాడు.

.............

"యుద్ధంలో అలసిపోయారు పాపం..." బుంగమూతి పెట్టి వెక్కిరించినట్లు పోజు పెట్టాడు.

.............

"పలుకదేం?...మూగపిల్ల నిచ్చావా... భక్తులతో పరిహాసమా...నోరునిచ్చి కావవయ్య బ్రహ్మయ్య!" అంటూ పెదాలు ఆడిస్తున్నాడు కళ్ళు పైకి పెట్టి.

.............

"ఏయ్ అలా గుడ్లెట్టి చూస్తారేం! మీ అమ్మగారిని కాస్త పల్కమనగూడదూ!" కోపంతో దబాయించాడు వంటింట్లో సామానులను

"ఊహు"నుదురు తుండు పెట్టుకుతుడుచుకున్నాడు — కొండను బ్రద్దలు కొట్టేవాడు కష్టపడుతున్నట్లుగా...ఇంక లాభం లేదనుకున్నాడు పాపం.

"ఎందుకోయ్! నామీద నీకింత అలుక?"

...సినిమాలోలాగా చదవటం మొదలు పెట్టాడు.

"చాల్లెండి"...

"ఏమిటో"......

.........

"ఇదిగో భాగ్యం! అసలు సంగతి చెప్పవేం. ఏంచేశాను నేను. చెప్పవన లేవ లేదనా?"......

.........

"మరి...లేచి మొఖం కడుక్కో లేదనా"

.........

...........

"ఇంకేంటబ్బా! మొఖంకడుక్కొని కాఫీ త్రాగలేదనా"... అతను ఇందాక కాఫీ త్రాగినట్లు మరచిపోయాడేమో!

"అవును!!! కాఫీ త్రాగి తమరు ఆఫీసుకు పోలేదని. ఆఫీసునుండివచ్చి సినిమాకు దయ చేయలేదని"...ఒక్కసారి పొంగి పొర్లిపోయాయి శ్రీమతి మాటలు.

"అదా అసలు గొడవ! సినిమాకు వెడితేనా యింతకోపం! ఏదో అప్పుడెప్పుడో వెళ్లాను. అంతే!" రాత్రి వెళ్ళినసంగతి ఆమెకు తెలియదని బుకాయించాడు.

"ఈ పదిరోజుల్లో ఎనిమిదిసార్లు వెళ్లారు. ఇలాగైతే నే వేగలేనమ్మా యీ సంసారంతో. (పిల్లా జల్లా ఉన్నట్లు)...అబ్బబ్బ ఊ! అంటే సినిమా. ఆ! అంటే సినిమా! ఆ వెధవ స్నేహితులు లోకులు దొరికారు...

విసనకఱ్ఱలా పమిటచెంగుతో విసురు కొంటూ రుసరుసలాడుతోంది. అంతవరకూ నోరు తెరుచుకొని గుడ్లప్పగించి చూస్తూన్న అతని తలలో పేను కరిచింది గట్టిగా... బుఱ్ఱగోక్కుంటూ ఏంచేయాలో తోచక బ్రష్ నోట్లో పెట్టుకొని పళ్లు తోముకుంటున్నాడు వసారాలో.

"గోడమీద గీతలు అవేనేం! నేను సినిమాకు వెళ్ళినప్పుడల్లా ఒక్కొక్క గీతే గీస్తుంది! అరే రాం! క్యాలర్నా పడా మురెఘో!" నోట్లో నీళ్లు ఒక్కసారి పుక్కిలించి, బుగ్గలు బిగబట్టి వదిలాడు నీళ్ల వంపులా...పాతకుర్చీలో కూలబడ్డాడు, రాత్రి సినిమాలో పాడినపాట పాడు కొంటూ. అతను బాగా పాడతాడు. ఆమెకి పాట అంటే యిష్టం. ఈసారి కొత్తపాట పాడితే కోపమంతా పోతుందనుకున్నాడు. కాని ఆ పప్పులు ఉడకలేదు.

"చాల్లెండి! మీ సంగీతం వింటుంటే చెవులు బ్రద్దలైపోతున్నాయ్" చెవులు మూసుకుంది భాగ్యం.

అతనికి ఉక్రోషమొచ్చింది. ఏదన్నా ఊరుకొంటాడు గాని తన పాట బాగులేదంటే మాత్రం గుండె ఆగిపోయినంత పనౌతుంది.

"మీరు సినిమాలకు వెళ్లడం మానేస్తారా మానరా?" నిలేసి అడిగేసింది భాగ్యం.

.............

"మిమ్మల్నే!"

.............

"అడిగినదానికి సమాధానం చెప్పకుండా అలా మూగనోము పట్టారేం?"

...............



# ★ ఉరుములు, మెరుపులు, ★

"వినుండి మరీ. పెండ్లివాళ్ళతో ఎంత చెప్పినా యింతే."

...............

"అయ్యో నా ఖర్మకొద్దీ! ఏనాడైనా 'ఇవిగో భాగ్యం! సినిమాకు వెళ్దాం' అని అడిగినపాపాన......పంపడం లేదు గానీ ఉంది.........నా మొఖానికి సినిమాలు కూడాను"

...............

"నారైతే రోజూను అయిదు పూట్లు వెళ్తావ్వు!"

...............

"మనసు పుట్టి అడగలేక అడగలేక అడిగినా......ఒక్క చీర పట్టండీ! మరీ బొత్తిగా విడవటానికి లేదండీ అంటే....ఎక్కడిది! నా యిల్లు బంగారం గానూ! అంతే బంగారం కూడాను......"

...............

"'అప్పుడమ్మా! మీ ఆయన తెలివి తక్కువ రూపాయలు తెస్తారు మీ కేం' అని మాస్తారు అమ్మలక్కలు...అబ్బ! అమాత్రం జాగ్రత్త లేకపోతే ఎలా? ఇవాళ బియ్యం ఉంటే రేపటికి ఉండవ్! పాలవాడికీ, చాకలివాడికి పెరిగిపోతున్నయ్ పేరయ్య పొట్టలాగ! ఇంట్లో కట్టెలేవ్..." ధడ ధడా వేదికమీద దంచేస్తున్న రాజకీయ నాయకునిలా ఆమె నిలబడి, కంటపొరా నకు చెల్లవేసిన గోడలకు ఎదురు గా, కదల్లా, ఒక్కొక్క మాట అభినయంతో సహా చెబుతూంటే అతను చెవులు గట్టిగా మూసుకొన్నాడు. ఎంతసేపైందో అలా!

"అవ్వకొండి...నామాటే అంత, రక్తా! ఇదుగో. నేను మాట్లాడితేనే చెవులు చిల్లుపడతయ్, ఏ గోడకో స్తంభానికో చెప్పుకుంటున్నాను. నా బ్రతుకంతా యింతే. ఒక గౌరవమా మున్నా!" ముసిరి కళ్ళు తొంది, గంగా ప్రవంతిలా నీలికండ్లలో నుండి!

అతనికి యిది కమామా గా నే ఉండి శాంతిగా వింటూ కూర్చున్నాడు, పైకి వినట్టు నటిస్తూ...ఇంకా ఉడికించాలని బుద్ధి పుట్టిందేమో, కొంటెగా నెక్కిరిస్తున్నట్టు యిటూ అటూ పచార్లు చేయటం మొదలు పెట్టాడు.

"నీకేమంటూ సినిమాకు వెళ్తే" తలకోయ ఊపుతూ ప్రశ్నించాడు.

"వెళ్ళండి. మీ యిష్టం. ఆ కే సాక్షి వెళ్ళండి. నాకేం అక్కర్లేదు."

గట్టుదగ్గిర తగాదా        ఫోటో: ఎస్. జి. కె. పర్వతాలు (ఉంగుటూరు)



"మరి ఎందుకలా అరుస్తావు?"

"బుద్ధి గడ్డితిన్నది. నేను కుక్కనీ నక్కనీ అరవటానికి. అనండి. మీ యిష్టం వచ్చినట్లనండి." మాటలు శోకరసంలో మునిగి మునిగి వస్తున్నయ్.

"చీరెలు కావాలా పాపం నీకు. అమ్మవాళ్ళ నడగరాదూ! కేజీలతో వచ్చేస్తాయి బెంగుళూరుసిల్కు చీరెలు!"

"ఇదిగో మీకే చెప్పేది. వాళ్ళ విషయం మీరు తేవద్దని ఎన్నిసార్లు చెప్పాలి!"

"ఏం శీకతీసేస్తావా?" గడ్డంక్రింద చేయి పెట్టుకొని మరీ అడిగాడు, కొంటెగా గ్రుడ్లు మిటకరిస్తూ.

"శీకతీసే కాళికామ్మవారినే మరినేను. మీకు కాళికాదేవిలా కనుపిస్తున్నాను. యింకాసేపు ఆగితే యింకా పుడతాయి."

"పుట్టవేం మరి, గయ్యాళిగంపలా అరుస్తుంటే!"

"అనండి. యింకా అనండి. మీనోటికి వచ్చినట్లల్లా అనండి. చీరెలు పెట్టకపోయినా, యిటువంటివన్నా పెట్టొద్దూ! ఏనాడో చేసుకున్న ఖర్మ." పెద్దగా విచారిస్తోంది పాపం భాగ్యం.

"నీకేం మహారాణిలా ముప్పూటలా తింటూ దుక్కలా బలుస్తున్నావు." బుగ్గలు ఉబ్బించి మరీ చూపించాడు, యిలా అని.

ఆమాటకు ఏమనాలో తోచలేదు మరి. దుఃఖంమాత్రం కట్టలు తెంచుకు పొంగిపోతూంది ఆమెకి.

"పల్లెటూరి గబ్బిలాయిని చేసుకొంటే యింతే మరి. సరసమూ, సారమూ ఏమన్నా" విరక్తి పుట్టినట్లు అన్నాడు.

"గబ్బిలాయినే. కుక్కని, నక్కను, గయ్యాళిని, శక్తిని మీపాలిట..." ఇంక రావటంలా మాటలు. కోపంచేత గొంతు బిగిసిపోయింది ఆమెకు. ఏడుస్తూ తలుపు గుమ్మందగ్గర అదోలా కూర్చుండిపోయింది ముక్కుముక్కు చీదుకొంటూ.

"ఆనాడు సీతామ్మవారు అనుభవించింది అశోకవనంలో. ఈనాడు నీవు అనుభవిస్తున్నావు. హారే రామ్! మనమిద్దరం అన్నదమ్ములం బాబూ" కళ్ళు పైకెత్తి, దేవునికొక దణ్ణం పారేసి కుర్చీలో చార్లపడ్డాడు. గడియారం 9 చూపిస్తూంది. పొయ్యిలో పిల్లి యింకా లేవలేదు. అతని కడుపులో ఎలుకలు గలాటా చేస్తున్నయ్. "ఆఫీసు మానేజరు పిలుస్తున్నాడు త్వరగా రమ్మని. ఇవ్వాళ పిండాకూడు ప్రాప్తిలే దేమో భగవాన్"అంటూ వీధినిబడి కాళ్ళకు బుద్ధి చెప్పాడు ఆఫీసుకు.

* * *

చకచకా నడిచిపోయే అతని కాళ్ళు ఆఫీసు గుమ్మందగ్గర ఠకీమని ఆగిపోయాయి. నుదురు గుమ్మాన్ని ముద్దెట్టుకుంది...... "అబ్బా!" అని పెద్దగా కేకపెట్టాడు. లోపల కుర్చీలో కునికిపాట్లు పడుతున్న ఆఫీసరు ఉలిక్కిపడ్డాడు.

"ఏమిటోయ్ అది! దెబ్బ తగిలిందేం? చూసుకుంటూ రాకూడదూ" నెమ్మదిగా చివాట్లు పెట్టాడు ఆఫీసరు, పొట్ట తడుముకుంటూ.

గుమాస్తా హృదయంలో అగ్ని అంటుకుంది. కొరకొరా చూచాడు ఒక్కసారి. తోటిగుమాస్తాలందరూ ఒక్కొక్కరే హాజరౌతున్నారు. తను ఆరోజున పది నిమిషాలు ముందేవచ్చాడు ఆఫీసుకు, భార్యతో దెబ్బలాట ఫలితంగా.

కాస్సేపటికి కాగితంముక్క అతని బల్లమీద ఉంది, ఆఫీసరు రమ్మంటున్నాడంటూ. కాలే కడుపుతో, బొప్పికట్టిన నుదురుతో ఆఫీసరు సమక్షంలో నిలబడ్డాడు, ఎటెన్షన్ పొజిషన్లో.

"ఏమోయ్ మిష్టర్! నిన్ను యీరోజునుండి హెడ్‌క్లర్కుగా ప్రమోట్ చేశాం. జాగ్రత్తగా ఉద్యోగధర్మాన్ని పాలించు." అని ఆఫీసరు నోటనుండి వెలువడుతున్న మాటలు ఎనాసిన్ టాబెట్సులాగా, ఆస్ప్రిన్ బిళ్ళలంగ అతని తలనొప్పినంతా క్షణంలో పోగొట్టేశాయి. తను ఏ స్వర్గలోకభువర్లోకంలో ఉన్నాడో అర్థంకావటంలేదు. చేయెత్తి నమస్కారం చేశాడు ఆఫీసరుగారికి. మిత్రులంతా అభినందించారు. టీపార్టీ ఐటమ్స్ అన్నీ తెల్లకాగితంమీద వరుసగా చెక్కబడి అతనికి అందించబడ్డాయి. కాగితం జేబులో పెట్టుకున్నాడేగాని అతను యీ ప్రపంచంలో లేడు. కుర్చీలో కూర్చున్నంతసేపూ క్షణం ఒక యుగంలా గడుస్తోంది. బల్లమీద ఫైల్సు అలానే ఉన్నయ్ దిక్కులు చూస్తూ.

గంటలు అయిదు కొట్టేసరికి ఆఫీసరుకు, మిత్రులకు మొత్తం అయిదువేల నమస్కారాలు పెట్టి యింటిదారి బట్టాడు. నడవటానికి మనస్సొప్పలేదు. ఎక్కలుంటే ఎగిరిపోయేవాడే..రిక్షావాడ్ని పిలచి ఠీవిగా కూర్చున్నాడు. ఎలాగైతేనేం యింటికి చేరి నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ వంటింట్లో జేరాడు. అమ్మగారు అక్కడలేదు. దొడ్లో వెదికాడు. తులసిచెట్టు చుట్టూ పదిసార్లు తిరిగాడు, ఊహూ-కనిపించనేలేదు. నెమ్మదిగా తన గదిలోకి వచ్చాడు, చాపచుట్టలా క్రిందపడుకొని ఏడుస్తూన్న సతిని చూచేసరికి అతని హృదయంనీరైపోయింది. నెమ్మదిగావచ్చి వీపుమీద తనచల్లటి చేతుల్తో నిమిరాడు. ఉలిక్కిపడిలేచి కూర్చుంది భాగ్యం.

"భాగ్యం! నీవు నిజంగా నా భాగ్యా

"ఏమండీ, మీయింట్లో అద్దెకేమైనా వాటాలున్నాయా?"

"ఒకభాగం ఖాళీగా ఉంది. కాని ఒక షరతు, ఎప్పుడూ గొడవగా, గోలగా ఉండేవాళ్లకి మేము అద్దెకివ్వం. మీకు పిల్లలున్నారా?"

"లేరు."

"రేడియోగాని, గ్రామఫోను గాని ఉందా?"

"లేదు,"

"కుక్కల్నిగాని- పిల్లుల్నిగాని పెంచుతున్నారా?"

"ఊహూ."

"అయితే, మీరు, మీ భార్యా నెమ్మదిగా మాట్లాడుకునే షరతు మీద అద్దెకిస్తాను."

"కాని నాకొక పెన్ ఉందండి అది రాసేటప్పుడు కొంచెం బర బర చప్పుడు చేస్తుంది."

నివి. మాకావా ఉద్యోగం ప్రమోట్ అయింది. లే పిచ్చిదానా. ఊరికే ఉడికిస్తే ఇంత బాధపడతావా. లే..."

"మీరు భోజనానికి లేవండి" దుఃఖం ఆనందం రెండూ మిళితమైన ఆమె గొంతుక వీణె మీటినట్లుంది. ప్రణయకోపం సంధ్యచీకట్లలో కలసిపోయింది. భోజనాలయ్యాయి. దంపతులిద్దరూ మైమరపించే ఆనందంతో తమ ఇలవేల్పు కనకదుర్గమ్మకు నమస్కృతులు సమర్పించారు మనస్సులో.

"భాగ్యం! సినిమాకు పోదామా...!"

"మీ ఇష్టం..."

"అమ్మదొంగా! దెబ్బలాడవేం. నీవూ వస్తున్నావనా." కొంటెగా నవ్వాడు.

ఇల్లు భద్రపరచింది భాగ్యం. అతను జట్కా పిలుచుకొచ్చాడు. ★